# TELUGU TELANGANA (089)
## Class - X Session 2023-24
## SAMPLE QUESTION PAPER
### TEXT BOOK SINGIDI – 2

**TIME: 3hrs** **MAX MARKS - 80**

*GENERAL INSTRUCTIONS:*
1. *The Question paper contains 2 parts & 4 sections. A, B, C and D*
2. *Attempting all the sections compulsory.*
3. *Before writing the answer read the instruction at the main Question.*
4. *All answers must write in Answer sheet only.*

1. **ఈ ప్రశ్నపత్రము 4 (నాలుగు) ఎ, బి, సి మరియు డి విభాగాలుగా విభజించబడింది.**
2. **అన్ని విభాగములు తప్పనిసరిగా రాయాలి.**
3. **ప్రతి ప్రధాన ప్రశ్న దగ్గర ఇవ్వబడిన సూచనలను చదివి, అర్థం చేసుకొని జవాబులు రాయాలి.**
4. **అన్ని జవాబులు జవాబు పత్రంలో మాత్రమే రాయాలి.**

## Section – A విభాగము – అ

**I. కింది గద్యాంశమును చదివి, దాని ఆధారంగా కింద ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను ఎంచుకొని మీ జవాబు పత్రంలో రాయండి.**

4**X2** =08

1926 మే 19న గోలకొండ పత్రిక ప్రారంభమైంది. నేడు ఉన్న సదుపాయాలు నాడు పత్రికా నిర్వహణకు ఏమాత్రం లేకుండె. సంపాదకుడే అన్ని పనులు నిర్వహించుకునేవాడు. విలేఖరి పని, వ్యాసరచయితల పని, గుమాస్తా పని, ప్రూఫ్ రీడర్ పని ఇలా దాదాపు అన్ని పనులు ఒక్కరే చేయవలసి వచ్చేది. ఈ పరిస్థితుల్లో గోలకొండ పత్రిక ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నది. బంధుమిత్రుల సహకారంతో సురవరం ప్రతాప రెడ్డి పట్టుదలతో పత్రిక నిర్వహించాడు. 1939 ఆగష్టు 3వ తేదీ నుండి గోలకొండ పత్రికకు సంపాదకుడుగా ప్రతాప రెడ్డి నియమితుడయ్యాడు. గోలకొండ

పత్రిక ప్రతాప రెడ్డి ప్రతిభకు అద్దం పట్టింది. తెలంగాణ ప్రజానీకాన్ని జాగృత పరచింది.

ఆయన రాసిన వ్యాసాలు, విమర్శలు, సంపాదకీయాలు వెయ్యికి పైగా ఉంటాయి. పత్రికలో చర్చా వేదిక నిర్వహించి నిజాలను నిగ్గు దేల్చే అవకాశాలను విమర్శకులకు కలిగించేవాడు. వ్యక్తి స్వాతంత్ర్యం, పౌర హక్కులు, ప్రాంతీయ భాషలకు, పత్రికా స్వాతంత్ర్యానికి గడ్డురోజులున్నప్పటికీ కూడా నిజాం ప్రభుత్వ ఆంక్షలను ఎదుర్కుంటూ గోలకొండ పత్రిక తెలంగాణ ప్రజల్లో కొత్తభావాలను, ఆలోచనలను, చైతన్యాన్ని రగిల్చింది.

ప్రశ్నలుః

i.గోలకొండ పత్రిక ఎప్పుడు ప్రారంభమైంది? దీని ప్రధాన సంపాదకుడు ఎవరు?

A) 1926 మే 19న, నిజాం
B) 1926 మే 19న, బంధుమిత్రులు
C) 1926 మే 19న
D)1926మే19న, సురవరం ప్రతాపరెడ్డి

ii. నాటి పత్రికా సంపాదకులు ఏయే పనులు చేసేవారు?

A) విలేఖరిపని, వ్యాసరచయితలపని, గుమాస్తాపని, ప్రూఫ్ రీడర్ పని
B) వ్యాసరచయితల పని, గుమాస్తా పని, ప్రూఫ్ రీడర్ పని, విలేఖరి పని
C) విలేఖరి పని, గుమాస్తా పని, ప్రూఫ్ రీడర్ పని, వ్యాసరచయితల పని
D) గుమాస్తా పని, ప్రూఫ్ రీడర్ పని

iii. ప్రతాప రెడ్డి గోలకొండ పత్రిక ద్వారా ఏమి చేశాడు?

A) పత్రికా స్వాతంత్ర్యానికి గడ్డురోజులు కల్పించడం
B) నిజాలను నిగ్గు దేల్చే అవకాశాలను విమర్శకులకు కలిగించడం
C) బంధు మిత్రుల సహకారం తీసుకోవడం
D) పత్రికకు సదుపాయాలు కల్పించడం

iv. గోలకొండ పత్రిక ప్రజల్లో ఏయే భావాలను రగిలించింది?

A) విప్లవ భావాలు, చైతన్యం
B) నిజాలను నిగ్గు దేల్చడం
C) తెలంగాణ ప్రజల్లో కొత్తభావాలను, ఆలోచనలను, చైతన్యాన్ని
D) నిజాం వ్యతిరేకోద్యమం

(లేదా)

**కింది** గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి. **4X2 =08**

పత్రికల్లో, టివిల్లో రకరకాల ఇంటర్వ్యూలు చూస్తూ ఉంటాం. ఇంటర్వ్యూలు రెండు రకాలు. ఉద్యోగాల ఎంపికకై అభ్యర్థి ప్రతిభను పరీక్షించడానికి చేసేది ఒకరకం. ఉద్యోగాన్నిసంపాదించడానికి అభ్యర్థులు పూర్తి సంసిద్ధతతో ఇంటర్వ్యూకు పోతారు. దీనిలో ఇంటర్వ్యూచేసే వ్యక్తులు ప్రముఖ పాత్ర పోషిస్తారు. ఇది మొదటిది. ప్రముఖుల జీవిత విశేషాలను తెలుసుకోవటానికి చేసేది మరోరకం. ప్రముఖుల, గొప్పవాళ్ళ నుండి వారి వివరాలను,విశేషాలను తెలుసుకోవటానికి చేసేది రెండో రకం. దీనిలో ఇంటర్వ్యూ చేయబడే వ్యక్తే కీలకం.

రెండవ రకం ఇంటర్వ్యూలో ఇంటర్వ్యూ చేసేవ్యక్తులు ముందుగా కొన్ని అంశాలపై ప్రశ్నలు తయారు చేసుకుంటారు. మొదట వారిని పరిచయం చేసుకుని, వారి వ్యక్తిగత వివరాల నుండి మొదలై వారి జీవితంలోని ముఖ్య సన్నివేశాలు, ఘట్టాలు, వారందించిన సేవలు, ఆశయాలు, సమాజానికి వారిచ్చే సందేశంతో ముగుస్తుంది. ఇట్లా చేసే ఇంటర్వ్యూల వివరాలను పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో ప్రజలు చూస్తూ ఉంటారు. ఆదర్శవంతులు, సంఘసంస్కర్తలు, కవులు, రచయితలు, ఉద్యమ కారులు, శాస్త్రవేత్తలు, రాజకీయనాయకులు, మొదలగు వారే కాకుండా మరే ఇతర రంగాలలోనైనా ఉత్తమ సేవలందించిన వాళ్ళందరినీ ఇంటర్వ్యూ చేయడం మనం చూస్తూ ఉంటాం. వీళ్ళజీవితాలు ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తాయి, దారిని చూపిస్తాయి.

<u>ప్రశ్నలుః</u>

i. ప్రముఖులను ఇంటర్వ్యూ చేయడానికి ఎట్లా సిద్ధం కావాలి?

A) మానసికంగా సంసిద్ధులుగా

B) ముందుగా అనుమతి తీసుకుని

C) ముందుగా కొన్ని అంశాలపై ప్రశ్నలు తయారు చేసుకోవాలి

D) బలవంతపు జవాబులు ఆశించడానికి

ii. ప్రముఖులను ఇంటర్వ్యూ ఎందుకు చేస్తారు?
A) వారి వివరాలను, విశేషాలను తెలుసుకోవటానికి.
B) అభ్యర్థి ప్రతిభను పరీక్షించడానికి.
C) వారిని పరిచయం చేసుకోవడానికి.
D) ఇవేవీ కాదు.

iii. మొదటి రకం ఇంటర్వ్యూ దేనికి సంబంధించినది?
A) ఉద్యోగాన్ని సంపాదించడానికి
B) జీవితంలో ముందుకు సాగడానికి,
C) ఉద్యోగాల ఎంపికలో అభ్యర్థి ప్రతిభను పరీక్షించడానికి
D) పరిచయాలు పెంచుకోవడానికి

iv. ఇంటర్వ్యూ అంటే ఏమిటి?
A) అభ్యర్థి యొక్క జాన పరిధిని తెలుసుకోవడం
B) ప్రముఖుల వివరాలను, విశేషాలను తెలుసుకోవడం
C) గొప్పవాళ్ల వ్యక్తిగత వివరాలను తెలుసుకోవడం
D) పైవన్నీ

## Section – B విభాగము – ఆ

2. **కింది** విషయాన్ని చదివి, అర్థం చేసుకుని, అడిగినట్లుగా ఒక లేఖ రాయండి. 1X4 = 04

i. <u>లేఖారచన</u>
హైదరాబాదులో 10వ తరగతి చదువుతున్న రాకేశ్ రక్తదాన ఆవశ్యకతను, దానివల్ల ప్రాణ దానం జరుగుతుందనే విషయాన్ని గురించి తెలుపుతూ అనంతపురం లోని రవి అనే మిత్రునికి రాస్తున్నట్లుగా ఒక లేఖ రాయండి.

3. **కింది** ప్రక్రియలలో ఒకదానికి జవాబు రాయండి. 1X4 = 04

i) **దినచర్య**
రాష్ట్ర స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)లో నీవు నీమిత్రులు కలసి పర్యావరణపరిరక్షణపై చేసిన నమూనా ప్రథమ బహుమతి సాధించింది. రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా బహుమతి తీసుకున్నావు. ఆనాటి రాత్రి నీ మనసులో కలిగిన భావాలను దినచర్యగా రాయండి.

ii) **వార్తారచన** (అన్ని ఆధారాలను తప్పనిసరిగా ఉపయోగించాలి.)

నీ పేరు మధూలిక. నీవు వనపర్తి జిల్లా గద్వాలలోని గీతాంజలి పబ్లిక్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్నావు. ఈ క్రింద ఇవ్వబడిన ఆధారాలతో నమస్తేతెలంగాణ వార్తాపత్రికకు ఒక వార్తానివేదిక రాయండి.

నేటి ఉదయం – నాలుగ రోడ్ల కూడలిలో – ప్రమాదం – హఠాత్ పరిణామానికి –తీవ్ర గాయాలతో- ఆసుపత్రికి – ముందుకి రాలేదు – సెల్ ఫోన్లలో రికార్డు – 108కి ఫోన్ చేసి – ప్రాణాలు కాపాడాను - నా వంతుగా – ఇది నా సామాజిక బాధ్యత - స్కూల్ కి ఆలస్యం - విషయం తెలిసిన ప్రిన్సిపాల్ - అభినందనలు – విద్యార్థులు తమ పరిధిలో- సామాజిక సేవ – సందేశం.

## <u>Section – C విభాగము – ఇ</u>

4. **కింది** నాలుగు సంధి కార్యాలకు జవాబులు రాయండి. **4X1 = 04**

**<u>సూత్రము</u>: కర్మధారయమునందు పేదాది పదములకు ఆలుతో సంధి జరిగినప్పుడు, అకారమునకు ఉ కారము, రుగాగమును వస్తాయి**.

i. ధాన్యపు గాదులు – ఏ సంధి?

A) ఆమ్రేడిత సంధి. B) పుంప్వాదేశ సంధి

C) గసడదవాదేశ సంధి D) రుగాగమ సంధి

ii. ఆగమము అంటే ఏమిటి?

A) మిత్రుని వలె వచ్చి చేరేది

B) శత్రువు వలె వచ్చి చేరేది

C) శత్రువు వలె రానిది

D) శత్రుమిత్రుల వలె వచ్చి చేరేది

iii. ఈ సూత్రమునకు ఉదాహరణ ఇవ్వండి.

A) భక్తురాలు B) బద్ధురాలు

C) గుణవంతురాలు D) అన్నీ

iv. ఈపదాలను కలిపి రాయండి -- కాలు+చేతులు

A) కాలుచేతులు B) కాలుసేతులు

C) కాలులుచేతులు D) కాల్లుచేతులు

5. **కింది** పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి, క్రింది ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి. **4X1 = 04**

**నాలుగు వైపులన్ జలధి నాల్కలుసాచుచు కూరుచుండె క**

i. ఈ పద్యపాదమునందు యతి స్థానాక్షరములు ఏవి?

A) 1 నుండి 11 B) 1 నుండి 10

C) 1 నుండి 14 D) 1 నుండి 12

ii. **ఈ పాదము ఏ పద్యమునకు చెందినది?**

A) ఉత్పలమాల B) చంపక మాల

C) శార్దూలం D) మత్తేభం

iii. చంపకమాలలో ఉండే గణాలేవి?

A) నజభజజజర B) సభరనమయవ

C) భరనభభరవ D) మసజసతతగ

iv. యతి అంటే ఏమిటి?

A) పద్యపాదంలో మొదటి అక్షరం

B) పద్యపాదంలో రెండవ అక్షరం

C) విరామము,విరతి,విశ్రాంతి

D) పద్యపాదంలో పన్నెండవ అక్షరం

6. **కింది** ఇవ్వబడిన సమాసాలకు జవాబులు గుర్తించి రాయండి. **4X1 = 04**

i. "అన్య పదార్ధ ప్రాధాన్యము కలది" - ఏ సమాస లక్షణం?

A) ద్వంద సమాసం B) ద్విగు సమాసం

C) రూపక సమాసం D) బహువ్రీహి సమాసం

ii. 'స్వాగత గౌరవాలు' పదానికి విగ్రహ వాక్యము ఏది?

A) స్వాగతం అనే గౌరవాలు

B) స్వాగతం చేత గౌరవము

C) గౌరవముతో స్వాగతము

D) స్వాగతము మరియు గౌరవము

iii. ద్విగు సమాసానికి ఉదాహరణ ఏది?

A) అంతర్ముఖుడు B) షణ్ముఖుడు

C) షడ్భుజాలు D) చతుర్ముఖుడు

iv. 'ఫాలాక్షుడు' ఏ సమాసము?

A) ద్విగు సమాసము B) ద్వంద సమాసము

C) బహువ్రీహి సమాసము D) రూపక సమాసము

7. **కింది** వాటికి అడిగిన విధంగా అలంకారాలు గుర్తించండి. **4X1 = 04**

i. ఉపమాలంకారానికి లక్షణం…

A) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన సమానధర్మం

B) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన పోలిక

C) ఉపమాన సమానధర్మములకు మనోహరమైన పోలిక

D) ఉపమావాచక ఉపమేయములకు మనోహరమైనపోలిక

ii. అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణం…

A) సహజ స్థితిని ఎన్నోరెట్లు ఎక్కువ చేసి చెప్పడం

B) పెద్దపెద్ద మేడలు ఆకాశమును తాకవు

C) భూపాలకులు పరోపకారులు

D) ఆ యేనుగు నడుస్తున్నకొండ వలె ఉన్నది

iii. క్రమాలంకారానికి మరో పేరు..

A) అక్రమాలంకారం B) సంఖ్యాలంకారం

C) యథాసంఖ్యాలంకారం D) అర్థాలంకారం

iv. ఉపమానము అంటే ఏమిటి?

A) ప్రసిద్ధ వస్తువు　　B) ప్రస్తుత వస్తువు

C) మూడవ వస్తువు　　D) ఇవేవీ కాదు

8. **కింది** వానికి పర్యాయపదాలు గుర్తించండి. 2X2 = 04

i. ఈ వాక్యాన్ని చదవండి. పర్యాయపదాలు గుర్తించండి.

**స్నేహితులతో నిజాయితీగా ఉండాలి. ఆ నిజాయితీ మనకు ఎందరో మిత్రులను సంపాదిస్తుంది. ఆ నెచ్చెలులే మనకు నిజమైన సంపద. సోపతి లేని వాడు మనిషి కాడు.**

A) స్నేహితులు, నిజాయితీ

B) మిత్రులు, నిజమైన సంపద

C) స్నేహితులు, మిత్రులు, నెచ్చెలులు

D) ఇవేవీ కాదు

ii. కనకం ------------ -----------

A) బంగారం, సువర్ణం　　B) స్వర్ణం, పుత్తడి

C) అపరంజి, పైడి　　D) పైవన్నీ

9. **కింది** జాతీయమునకు అర్థములు గుర్తించండి. 2X2 = 04

i. <u>పీడ వదలడం</u>

A) నశించడం　　B) అంతమవడం

C) మరణించడం　　D) అ,ఆలు సరియైనవి

ii. ఈ క్రింది వాక్యాలలో అర్థవంతమైన జాతీయ ప్రయోగాన్ని గుర్తించండి

A) భారత దేశం ఆరునూరైనా శత్రువులకు తల వంచదు.

B) అల్లుళ్లకు తల వంచుట పరువుతక్కువ పని.

C) అనువుగాని చోట అధికుల మనరాదు.

D) కరుణాహృదయంతో సమాజ సేవకు సిద్ధమవ్వాలి.

10. **కింది** వాక్యానికి సరైన సామెతను గుర్తించండి. 2X2 = 04

i. ఒకరి బాధ మరొకరికి సంతోషాన్ని కలిగించుట

A) అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని

B) ఎద్దు పుండు కాకికి ముద్దు

C) ఉరుము ఉరిమి మంగలం మీద పడినట్లు
D) అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు

ఈ క్రింది వాక్యానికి సరైన సామెతను గుర్తించండి.
ii. సంబంధం లేనివారు దోషులగుట
A) ఉరుము ఉరిమి మంగలం మీద పడినట్లు
B) తవ్వేడిస్తే తంగెళ్ళు పీకాలి
C) క్రింద పడ్డా పైచేయి నాదే
D) ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే

11. **కింది** పాఠ్యాంశములకు ప్రక్రియలు గుర్తించండి. **2X1 = 02**
i. "లక్ష్యసిద్ధి" పాఠము ఏ ప్రక్రియకు చెందినది?
A) కథానిక
B) చారిత్రక, సంస్కృతి వ్యాసం
C) జీవిత చరిత్ర
D) సంపాదకీయ వ్యాసం
ii. ఎవరి భాష వారికి వినసొంపు---
A) వచన కవిత
B) భాషా వ్యాసం
C) పురాణ కవిత
D) చారిత్రక వ్యాసం

12. **కింది** పరిచిత గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి. **4X1 = 04**

కనీస అవసరాలు తీరడం, గౌరవ ప్రదంగా బ్రతకడం ప్రజల ప్రాథమిక హక్కు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యేవి. పరాయి పాలనలో నిధుల మళ్ళింపు, పాలనా పరమైన వివక్ష వల్ల అవి తెలంగాణకు అందలేదు. అందువల్ల మూడుతరాల అణచివేతలో మగ్గిన సమాజాన్ని మళ్ళా సంక్షేమపథకాల రూపంలో ఆదుకోవడం తప్పనిసరి.
తెలంగాణకు నీటిపారుదల రంగంలో జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దడం ఒక బృహత్కార్యం. పరిపాలనా రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం కూడా అవసరమే. తెలంగాణ ఒకప్పుడు దేశంగా ఉండేది. స్వీయ పరిపాలన మనకు కొత్తగాదు. అపారమైన వనరులు ఉన్నాయి. ప్రజలు కష్టించే తత్వం గలవారు. బుద్ధిబలానికి కొదవ లేదు. ఇందుకుతోడు మూడుతరాల పాటు స్వేఛ్ఛాస్వాతంత్ర్యాల కోసం పోరాడిన జాతికి వాటి విలువ తెలిసే

ఉంటుంది. అందువల్ల తెలంగాణ భవిష్యత్తుపై సందేహానికి తావు లేదు. స్వతంత్ర తెలంగాణ అభివృద్ధి బాటలో పయనిస్తుంది. ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది.

**ప్రశ్నలు**.

i. ఎప్పుడు తెలంగాణకు సంక్షేమ పథకాలు అందలేదు?
 A) నిధుల మళ్ళింపు జరిగినప్పుడు
 B) పాలనాపరమైన వివక్ష చూపినప్పుడు.
 C) స్వీయ దేశంగా ఉన్నప్పుడు
 D) స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దాలలో.

ii. మూడుతరాల సమాజము ఎందుకు అణచివేతలో మగ్గింది?
 A) పరాయి పాలన
 B) నిధుల మళ్ళింపు,
 C) పాలనా పరమైన వివక్ష.
 D) పైవన్నీ

iii. తెలంగాణ పరిపాలనా రంగంలో ఏది అవసరం?
 A) భవిష్యత్తుపై సందేహాలు లేకుండడం
 B) ప్రజలను ఆదుకోవడం
 C) సంస్కరణలు ప్రవేశపెట్టడం
 D) అన్యాయాన్ని చక్కదిద్దడం

iv. తెలంగాణ జాతి ఎటువంటిది?
 A) స్వేఛ్ఛాస్వాతంత్ర్యాల విలువ తెలిసినది
 B) స్వేఛ్ఛాస్వాతంత్ర్యాల విలువ తెలియనిది.
 C) అణచివేతలో మగ్గినది
 D) స్వీయరాష్ట్రం కోసం పోరాడినది

(లేదా)

**కింది** పద్యము చదివి,అర్థం చేసుకుని,దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి. **4X1 = 04**

సిరి లేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనో
హార సౌజన్యము గల్గినన్ సురభి మల్లా! నీతి వాచస్పతీ!

**ప్రశ్నలు.**

i. పండితుడు ఎవరి పాదాలకు నమస్కరించాలి?

అ)తల్లి తండ్రుల పాదాలకు ఆ)సోదరుల పాదాలకు

ఇ)భగవంతుని పాదాలకు ఈ)గురువుగారి పాదాలకు

ii. పండితుడు ఎటువంటి గుణం కలవాడై ఉండాలి?

అ)సహన గుణం ఆ)మంచి శీలం

ఇ)దాన గుణం ఈ)త్యాగ గుణం

iii. ఈ పద్యము లోని మకుటం ఏది?

అ)సురభిమల్లా నీతి వాచస్పతీ ఆ)సిరిలేకైనా

ఇ)గురుపాదానతి ఈ)పైవన్నీ

iv. సత్యోక్తి – పదాన్ని విడదీయండి.

అ) సత్+యోక్తి ఆ) సత్య+యోక్తి

ఇ) సత్య+ఉక్తి ఈ) సత్+ఉక్తి

## Section – D విభాగము – ఈ

13. **కింది** ప్రశ్నలలో రెండింటికి సంగ్రహంగా జవాబు రాయండి. 2X2 = 04

i. నగరజీవికి తీరిక దక్కదు.కోరిక చిక్కదు అనే కవితా పంక్తులలోని వాస్తవాన్ని వివరించండి.

ii. “మిత్రుడు పుస్తకం వలె మంచి దారి చూపుతాడ”ని ఎట్లా చెప్పగలరు?

iii. హాలికునకు కావలసిన వసతిసౌకర్యాలు ఏవిధంగా ఉంటే అతడు సంతృప్తిచెందుతాడు?

iv. పూజకు సత్యం, దయ, ఏకాగ్రత అనే పుష్పాలు అవసరం అని గ్రహించారు కదా. మరి చదువు విషయంలో ఏవేవి అవసరం అనుకుంటున్నారు?

14. **కింది** ప్రశ్నలలో రెండింటికి సంగ్రహంగా జవాబు రాయండి. **2X2 = 04**

i. సంపాదకీయాలు పత్రికల్లో ఎందుకు రాస్తారు?

ii. "తెలంగాణము ఈజిప్టు వలె ప్రపంచపు అంగడి" అనడానికి కారణాలు రాయండి?

iii.సామల రచనా శైలిని ప్రశంసిస్తూ రాయండి?

15. **కింది** ప్రశ్నలలో ఒకదానికి విపులంగా జవాబు రాయండి. **1X4 = 04**

i. మనుమరాలి మాటలు విని తాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు?

ii. సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి. దీనిని సమర్థించండి.

16. **కింది** ప్రశ్నలలో ఒకదానికి విపులంగా జవాబు రాయండి. **1X4 = 04**

i. శతక పద్యాలలోని నీతులు నిత్య జీవితంలో ఎట్లా ఉపయోగపడతాయో విశ్లేషించి రాయండి.

ii. "సిరి మూటగట్టుకొని పోవంజాలిరే" అనడంలో బలి చక్రవర్తి ఆంతర్యమేమై ఉండవచ్చు ?

17. **కింది పద్యాలలో ఒక దానికి అన్వయ క్రమంలో ప్రతి పదార్థాలు రాయండి**. **1X6 = 06**

i. ఊరూరం జనులెల్ల భిక్షమిడరో, యుండం గుహల్గల్గవో
చీరానీకము వీధులం దొరకదో, శీతామృత స్వచ్ఛవాః
పూరంబేరుల బారదో, తపసులం బ్రోవంగ నీవోపవో
చేరంబోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా !

ii. వేద పురాణ శాస్త్ర పదవీ నదవీయసి యైన పెద్ద ము
త్తైదువ కాశికానగర హాటక పీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా! యిటు రమ్మని పిల్చె హస్త సం
జ్ఞా దర లీల రత్న ఖచితా భరణంబులు ఘల్లు ఘల్లనన్ !

18. **కింది** ఉపవాచక ప్రశ్నలలో <u>రెండింటికి</u> విపులంగా జవాబు రాయండి.
2X4 = 08

i. వాలి సుగ్రీవుల విరోధాన్ని గురించి వివరించండి.

ii.సీతారాముల కళ్యాణ వృత్తాంతాన్ని వివరించండి.

iii.హనుమంతుడు సీతాన్వేషణ చేసిన కథను తెల్పండి.

iv.రాముడు వానరసైన్యంతో లంకను చేరిన వృత్తాంతాన్ని రాయండి.

((((()))))